PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 10-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :37 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## కొన్ని పార్టీలు ఎస్ఐఆర్‌కు సహకరించడం లేదు - ఈసీ కీలక వ్యాఖ్యలు



## డిజిటల్ ఐడీ దిశగా యూకే.. మన ఆధార్‌పై కీర్ స్టార్మర్ మనసు



# ట్రంప్ పీస్ ప్లాన్‌పై సంతకాలు.. ఎక్స్ వేదికగా మోదీ పోస్ట్




- హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు.
- ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుంది.
- సోమవారం బందీలు విడుదల కావొచ్చని ట్రంప్ చెప్పారు.

గాజా లో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్‌మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు.

## మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవు..
# కర్ణాటక కీలక నిర్ణయం

మహిళా ఉద్యోగుల విషయంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెలకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగినులతో పాటు వస్త్రపరిశ్రమ, బహుళజాతి సంస్థలు, ఐటీ కంపెనీలు, ఇతర ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేసే వారికి ఈ సెలవు వర్తించనుందని ప్రభుత్వం వెల్లడించింది.



# బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే 'స్థానిక' ఎన్నికలకు వెళ్తాం: కాంగ్రెస్



బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితర నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి, తీరతాం



## హైదరాబాద్‌లో 220 కిలోల ఎఫిడ్రిన్ పట్టివేత






## బీసీ రిజర్వేషన్లు.. తెలంగాణ హైకోర్టు షాక్..

తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో నేడు వాడీవేడి వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించి షాక్ ఇచ్చింది.

# 'స్థానిక' ఎన్నికల్లో లబ్ధికి కాంగ్రెస్ చేసిన కుట్రలు విఫలమయ్యాయి:



హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ చేసిన కుట్రలు విఫలమయ్యాయని భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే వ్యవహారంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా నాటకాలు ఆపాలన్నారు. ఆరు గ్యారంటీల్లాగే 42 శాతం బీసీ రిజర్వేషన్లూ డ్రామా అని వ్యాఖ్యానించారు. 55 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ ఏనాడైనా బీసీల కోసం పనిచేసిందా? అని ప్రశ్నించారు. హస్తం పార్టీకి చిత్తశుద్ధి ఉంటే జాతీయ నేతలతో దిల్లీ వేదికగా కొట్లాడాలన్నారు. పార్లమెంటులో ఈ మేరకు చట్టం చేయించాలన్నారు. కలిసి వచ్చేందుకు తమ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధమేనని తెలిపారు.

**కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు: కిషన్‌రెడ్డి**

రేవంత్‌రెడ్డి సర్కారు చేతకానితనం వల్లే హైకోర్టు స్టే విధించిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ప్లాన్-బీ సిద్ధం చేసుకుని కోర్టులో తూతూమంత్రంగా వాదించారని ఆరోపించారు. బీసీలను హస్తం పార్టీ రాజకీయంగా వాడుకుంటోందని వ్యాఖ్యానించారు. కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నప్పుడే సుప్రీం కోర్టు రిజర్వేషన్లపై 50శాతం పరిమితి విధించిందని గుర్తుచేశారు.

## హైకోర్టు ఎదుట బీసీ సంఘాల ఆందోళన..

**బీసీల నోటికాడ ముద్ద లాక్కున్నారు**



## సర్కార్ నడవట్లేదు..సర్కస్ నడుపుతున్నారు

- బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం
- మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్



రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త

**- మంత్రి తుమ్మల కీలక ప్రకటన**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**

మొక్కజొన్న పంట(సి ఓ ఆర్ ఎన్ క్రాఫ్ట్ అంటే)ను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు( తెలిపారు.బి గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి(సీఎం రేవంత్ రెడ్డి తో మద్దతు ధరకు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడంపై మంత్రి తుమ్మల చర్చించారు. మొక్కజొన్న పంటకు కేంద్రం మద్దతు ధర ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు కొనుగోళ్లకు ముందుకు రాలేదని.. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సూచనతో రాష్ట్ర ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్టు ప్రకటించారు.గత సంవత్సరం కూడా కేంద్రం కేవలం మద్దతు ప్రకటనకే పరిమితమై, ఎలాంటి కొనుగోళ్లు జరపకపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వమే దాదాపు రూ.535 కోట్లు ఖర్చు పెట్టి రాష్ట్రంలో పండిన జొన్న పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసిన విషయాన్ని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రంలో మొత్తం 6,24,544 ఎకరాల్లో మొక్కజొన్న సాగు అయిందని, సాగు పరిస్థితులు మెరుగవ్వడంతో సగటున ఎకరాకు 18.50 క్వింటల్ దిగుబడి వచ్చి, మొత్తం 11.56 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి అవుతుందని అంచనా వేసినట్టు తెలిపారు. అదేవిధంగా ఈ సీజన్ లో 8.66 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా వేశామని తెలిపారు.సెప్టెంబర్ 3 వ వారం నుండే మార్కెట్లోకి భారీగా మొక్కజొన్న పంట రావడం వలన ధరలు తగ్గిపోయాయని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధరలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎం ఎస్ పి (2,400/క్వింటల్) కన్నా ?441 తక్కువగా రూ. 1,959 రూపాయలు ఉందని, దీని వలన మొక్క రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. 8.66 లక్షల మెట్రిక్ టన్నులు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంపైరూ.2400 కోట్ల భారం



పడుతుందని, అయినప్పటికీ రాష్ట్ర రైతుల ప్రయోజనార్థం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతులు తమ ఉత్పత్తిని సమీపంలోని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, మద్దతు ధర పొందవలసిందిగా రైతులకు సూచించారు.రాష్ట్రంలోని మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు ఈ మద్దతు ధర అవకాశాన్ని వినియోగించుకొని, తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు అమ్మకాలు చేయకుండా, మార్క్ ఫెడ్ నిర్వహిస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని రైతులను కోరారు. అదేవిధంగా పి ఎస్ ఎస్ స్కీం కింద కేంద్రం కొనుగోలు చేసే పెసర, మినుము, సోయాచిక్కుడు, కంది, వేరుశనగ లాంటి పంటలపై కేంద్రం 25% సీలింగ్ విధించిందని, రైతులు పండించిన పంటలను పూర్తిగా కొనగోలు చేయడానికి ఈ సీలింగ్ అడ్డంకిగా మారుతుందని మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సీలింగ్‌ను దాటి రైతులు పండించిన మొత్తం పంటను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్టు తెలిపారు. మొక్కజొన్న, జొన్న లాంటి పంటలకు కేవలం మద్దతు ప్రకటనలకే పరిమితం కాకుండా ధరలు పడిపోయినప్పుడు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసినట్లైతే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉండదని, రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటవుంతుని మంత్రి అభిప్రాయపడ్డారు.

# రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం

**- రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**- ధాన్యం సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలి**
**- గన్ని సంచులు, ఇతర సామగ్రి అందుబాటులో ఉన్నాయి**
**- జిల్లా కలెక్టర్ ఎం. హరిత**
**- ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష**






**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ మేకార్తీక్ దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**

రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించడమే లక్ష్యమని కలెక్టర్ ఎం. హరిత స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ 2025-26 ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, రవాణా, మార్కెటింగ్, సహకార, ఐకేపీ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2,11,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, ఈ సీజన్లో దాదాపు 2,70,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా గ్రామాల్లో వరి కోతలు మొదలు అయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెంటనే ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే రైతులకు ధాన్యం కేంద్రాలకు ఎలా తరలించాలి? తేమ శాతం వివరాలు తెలిపి టోకెన్లు ఇవ్వాలని ఆదేశించారు. సన్న ధాన్యాన్ని నిర్ధారించి, దాని వివరాలు కొనుగోలు కేంద్రాల బాధ్యులకు ఇవ్వాలని సూచించారు. ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ధాన్యం సేకరణ, రైతుల వివరాల నమోదు ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చామని కలెక్టర్ తెలిపారు.పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో ఇబ్బందులు తొలగించాలని సూచించారు. ధాన్యం సేకరణ, రవాణా, లారీలు ఇతర ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా ఇస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ధాన్యాన్ని సేకరించేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో 144, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 79, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కలిపి మొత్తం 231 ప్రారంభించనున్నట్లు తెలిపారు.అందుబాటులో పరికరాలు జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. టార్పాలిన్లు 7592, తూకం వేసే యంత్రాలు 764, ప్యాడీ క్లీనర్లు 731, తేమ శాతం చూసే మెషిన్లు 603, గ్రెన్ కాలిపర్స్ 270 ఇతర యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీఏఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు

**- బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**



బీసీలకు 42% రిజర్వేషన్లను జీవో నెంబర్ 9లో ఇచ్చిన ప్రభుత్వం జీవో నెంబర్ 9పై స్టే విధించిన హైకోర్టు ఈ జీవో ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి ప్రభుత్వానికి 4 వారాలు సమయం కోర్టు ఆర్డర్ కాపీ వచ్చాక స్థానిక సంస్థల ఎన్నికలపై ఈసీ నిర్ణయం

## ఓపెన్ డిగ్రీ లో చేరండి

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 9 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



చేర్యాల పట్టణ ప్రాంతంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ లొ చేరటానికి ఈ నెల 10/10/2025చివరి అవకాశం ఉందని అధ్యయన కేంద్ర కో ఆర్డినేటర్ ఎన్. రజని తెలిపారు. ఇందులో చేరటానికి ఇంటర్, ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్ , ఐ టి ఐ, చేసిన విద్యార్థులు అర్హులు అని అన్నారు. ఇంకా ఇతర వివరాలకు

## 50 కేజీల బియ్యం అందజేత

**మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 9 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో ఇటీవల బైర స్వామీ మృతి చెందడం జరిగినది.ఈవిషయం తెలుసుకున్న కమాన్ యూత్ మృతుని కుటుంబానిక 50 కేజీ బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోముస్కు భాస్కర్, బండోజు వంశీ, సాతెల్లి భరత్, సాతెల్లి రాజు, సుంకోజు సదాశివ, మేకల అజయ్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు స్టే విధిస్తుందని ఊహించలేదు మంత్రి పొన్నం

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**



హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల కాపీ అందిన తర్వాత చట్టపరంగా, న్యాయపరంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించడం జరిగింది ప్రభుత్వం కుల సర్వే నిర్వహించి డెడికేటెడ్ కమిషన్ వేసి అన్ని విధాలుగా చిత్తశుద్ధితో వ్యవహరించింది స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీలు హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో సమాధానం చెప్పాలి రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు వెళ్తాం

## బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కాలంటే 9వ షెడ్యూల్లో చేర్చి ప్రొటెక్షన్ కోసం రాజ్యాంగ సవరణ జరగాలని మేము ముందు నుండి చెప్తున్నాం

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**




జీవో ద్వారా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తే ఎన్నికలు జరగవు.. సుప్రీంకోర్టులో 50% మించకూడదు అని తీర్పు ఉంది బీసీలకు 42% రిజర్వేషన్ల జీవో తెచ్చారు. ఇది కోర్టులో నిలబడదు అని రేవంత్ రెడ్డికి తెలుసు, మంత్రులకు తెలుసు, తెలంగాణ ప్రజలకు మొత్తానికి తెలుసు దీని గురించి నేను అసెంబ్లీలో మాట్లాడితే మంత్రులు నా మీద నోరు పారేసుకున్నారు గంగుల కమలాకర్

## సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికల గులాబీ జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేంద్రరావు ఆధ్వర్యంలో**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అగన్న ఇట్టి కార్యక్రమం లో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, మాజీ సెస్ డైరెక్టర్లు ఏనుగు విజయ రామారావు, కొమ్ము బాలయ్య, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ శీలం జనాభాయ్, మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు.మండలం లోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ అభ్యర్థి ఎంపిక కొరకు సమావేశం

**మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 9 దూలిమిట్ట ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



దూల్మిట్ట గ్రామం ఎంపీటీసీ అభ్యర్థి ఎంపిక, పరిశీలన కోసం సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం దూలి మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో దూలిమిట్ట గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోల సాయలు గౌడ్, దూలిమిట్ట మరియు మద్దూర్ మండలాల మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి గద్దల మహేందర్, మండల అధ్యక్షురాలు లత, మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ,మండల ఉపాధ్యక్షులు, మరియు మండల నాయకులు గ్రామ నాయకులు యూత్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ సర్పంచులు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా శాంతినగర్ కు చెందిన వడ్లూరి రచన అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2,00,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు

## పది రోజుల నిరసన ఉద్యమ కార్యచరణ

**మే కార్తీ దినపత్రిక అక్టోబర్ 9 సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**




మందకృష్ణ మాదిగ నేతృత్వంలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై జరిగిన దాడి నిరసిస్తూ పది రోజుల పాటు జాతీయస్థాయిలో జరగనున్న ఉద్యమ కార్యాచరణలో భాగస్వాములు కావాలని కోరుతున్నాము. ఈ దాడి దళితులపై జరిగిన దాడి...ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి పై జరిగిన దాడి ...ఈ దాడి భారత రాజ్యాంగం పైన జరిగిన దాడిగా.. చూడాల్సిన అవసరం ఉంది .అందువల్ల అన్ని వర్గాల ప్రజలు ఈ దాడిని ఖండించాల్సిన అవసరం ఉంది. ఈ దాడి పైన నిరసన వ్యక్తం చేయాల్సిన అవసరం ఉంది. అందుకోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరగబోతున్న పది రోజుల ఉద్యమ నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరుతున్నాం.

# తెలంగాణ లోకల్ బాడీ ఎన్నికలు నిలిపివేత




మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

హైదరాబాద్. తెలంగాణ హైకోర్టులో ప్రభుత్వానికి ఎదురుదె బ్బ తగిలింది. తెలంగాణ లోకల్ బాడీ ఎన్నికలు నిలిపివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

జీవో నంబర్ 9పై హైకోర్టు స్టే విధించింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.అంతకుముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో విచారణలో భాగంగా ఏజీ సుదర్శన్‌రెడ్డి తన వాదనలు వినిపిస్తూ.. ‘ 57.6 శాతం బీసీ జనాభా ఉందని సర్వేలో తేలింది. బీసీల సంఖ్యపై ఎలాంటి అభ్యంతరం లేనప్పుడు పిటిషనర్లకు రిపోర్ట్ ఎందుకు?, బిల్లుపై ఒక్క పార్టీ కూడా అభ్యంతరం తెలపలేదు.గవర్నర్ గడువులోగా ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుంది. తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రత్యేకంగా నోటిఫై చేయాల్సిన అవసరం లేదు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైందని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లిన ఏజీ సుదర్శన్ రెడ్డి. నోటిఫికేషన్ విడుదలయ్యాక కోర్టులు జోక్యం చేసుకోలేవు. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణాను అనుసరిస్తూ కులం వివరాలను జనగణనలోకి తీసుకోనుంది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వేరు.. లోకల్ బాడీ ఎన్నికల రిజర్వేషన్లు వేరు. ఇందిరా సహాని కేసు విద్య, ఉద్యోగాలకు సంబంధించినది. మేం రాజకీయ రిజర్వేషన్ల కోసమే జీవో తెచ్చాం’ అని వివరించారు.

# నగదు కోసం స్నేహితుడే నరికి, ముక్కలు చేసి పడేశాడు




మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో జరిగిన దారుణ హత్య కేసును పోలీసులు ఛేదించారు. సెప్టెంబర్ 15న హైదరాబాద్కు వెళ్తున్నానని చెప్పి బయలుదేరిన వెంకటేశ్వర్లు(38) అదృశ్యమైన కేసులో ఆయన స్నేహితుడు అశోక్ ప్రధాన నిందితుడిగా తేలాడు. వెంకటేశ్వర్లు వద్ద ఉన్న నగదు కోసమే ఈ హత్యకు ప్లాన్ చేశాడు. సెప్టెంబర్ 16న వెంకటేశ్వర్లును తన రూమ్కు పిలిపించి నిద్రిస్తున్న సమయంలో ముక్కలుగా నరికాడు. ఆ తర్వాత శరీరం భాగాలను బైక్పై ఖమ్మం శివారు ప్రాంతాల్లో పడేశాడు.

# ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



టీజీ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. మొదటి విడత ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇవాల్టి నుంచి ఈనెల 11 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈనెల 12న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహారణకు ఈనెల 15 వరకు గడువు ఉండనుంది. ఈనెల 23న మొదటి విడత ఎంపీటీసీ జడ్పిటిసి %శ్రీ% ఎన్నికలు, నవంబర్ 11న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# టి జి ఎస్ ఆర్టిసి ఎండి వై నాగిరెడ్డి కి వినతి పత్రం అందజేసిన బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బృందం



అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని పేద మధ్య తరగతి ప్రజల పక్షాన బస్ భవన్ లో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ బృందం ఈ సందర్భంగా మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్, బండారు లక్ష్మా రెడ్డి, కాలేరు వెంకటేష్ మరియు ఎమ్మెల్సీలు సురభి వాణి దేవి, దేశపతి శ్రీనివాస్ ఉన్నారు.

# హైదరాబాద్‌లో మరో డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు

మేకార్తి తినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ నిర్వహించి..
జీడిమెట్లలో రూ.72 కోట్ల విలువైన డ్రగ్స్
స్వాధీనం 220 కిలోల ఎపిడ్రిన్ డ్రగ్స్
లభ్యం కావడంతో.. దాన్ని సీజ్ చేసేసిన
ఈగల్ టీమ్ అధికారులు మొత్తం
నలుగురు నిందితులు అరెస్టు.. మరొకరు
పరారీలో ఉండగా గాలింపు చర్యలు షురూ
హైదరాబాద్‌లోనే ఒక పరిశ్రమలో ఈ
డ్రగ్స్‌ని తయారు చేసినట్లుగా గుర్తించిన
అధికారులు



# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరిత**
**- ఏడు జడ్పీటీసీ స్థానాలు, 65 ఎంపీటీసీ స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు**
**- ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన**



మేకార్తి దినపత్రిక అక్టోబర్ వేములవాడ,

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరిత తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, బోయినిపల్లి, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయాల్లో, రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సెప్టెంబర్ 29 వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా జిల్లాలో మొదటి విడతలో ఏడు జడ్పీటీసీలు స్థానాలు, 65 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు.ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. పీఓ, ఏపీఓలకు ఇప్పటికే ఒక విడత శిక్షణ ఇచ్చామని, మరో విడత ఇస్తామని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎం. హరిత**
**- ఏడు జడ్పీటీసీ స్థానాలు, 65 ఎంపీటీసీ స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు**
**- ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ వేములవాడ, ప్రతినిధి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరిత తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, బోయినిపల్లి, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయాల్లో, రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సెప్టెంబర్ 29 వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా జిల్లాలో మొదటి విడతలో ఏడు జడ్పీటీసీలు స్థానాలు, 65 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు.ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. పీఓ, ఏపీఓలకు ఇప్పటికే ఒక విడత శిక్షణ ఇచ్చామని, మరో విడత ఇస్తామని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.




# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి కలెక్టర్ ఎం. హరిత

**- బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ బోయినపల్లి,

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. బోయిన పల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.



# చిరుత పులి సంచారం కలకలం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



ఆదిలాబాద్: చిరుత పులి సంచారం కలకలం బోథ్ అటవీ రేంజ్ పరిధిలో గత నాలుగు రోజుల్లో చిరుత పులి దాడిలో రెండు ఆవులు మృతి చెందాయి. నిగిని అటవీ ప్రాంత సమీపంలో మేత మేస్తున్న ఆవులపై చిరుత దాడి చేసింది. అడవిలో చిరుతల సంచారం వల్ల సమీప గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళనకు గురవుతున్నారు. పంట చేలల్లోకి వెళ్లడానికి, వ్యవసాయ పనులు చేయడానికి కూలీలు భయపడుతున్నారు. అటవీ విస్తీర్ణం పెరగడం, నీరు పుష్కలంగా లభించడంతో వన్యప్రాణులు ఆవాసాలుగా మారుతున్నాయని పేర్కొంటున్నారు. మృతి చెందిన పశువుల యజమానులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం ఇప్పిస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. అడవిలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పొలం పనులకు వెళ్లేవారు గుంపులుగా వెళ్లాలని సూచించారు.

# రాత్రిలోగా అభ్యర్థుల జాబితా సిద్ధం చేయాలి సీఎం రేవంత్‌రెడ్డి

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై ఏర్పడిన సవాళ్లను ఎదుర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళు ుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ఏ ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

పార్టీ నేతలు, ఇన్‌ఛార్జి మంత్రులతో జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ ఇన్‌ఛార్జి మంత్రులు, ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. ఎంపీపీలు, జడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ నిర్ణయిస్తుంది. హైకోర్టులో కొనసాగుతున్న బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి” అని సూచించారు.

అదేవిధంగా, అభ్యర్థుల బీ ఫారం జారీ చేయడం, నో డ్యూ సర్టిఫికెట్లు సిద్ధం చేయడం వంటి అంశాలను కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

తొలివిడత అభ్యర్థుల జాబితా ఈరోజు రాత్రి కల్లా సిద్ధం కావాలి” అని రేవంత్‌రెడ్డి స్పష్టంగా పేర్కొన్నారు.పార్టీ అంతర్గతంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఇప్పుడు తుది దశలోకి ప్రవేశించినట్లు సమాచారం....

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

**– బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళి కృష్ణ..**

మేకార్తి దినపత్రిక

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత కొట్టే మురళీకృష్ణ మండిపడ్డారు. గురువారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితేకాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యే అవకాశం ఉందని, ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉండడంతో రేవంత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ సర్కార్ పనిచేయడం లేదని , కేవలం కోర్టుల్లో హడావిడి చేస్తూ, అసలు అంశాన్ని పక్కదోవ పట్టించే రాజకీయాలను కాంగ్రెస్ చేస్తుందని ఆయన ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గందరగోళంపై కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ విషయంలో ప్రజల్ని నమ్మించి మోసం చేసేందుకే కోర్టుల వద్ద మంత్రులు హడావిడి చేస్తున్నారని, నిన్న హైకోర్టు వద్ద మంత్రుల హడావుడి సినిమా హైడ్రామాను తలపించిందనీ ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ను నిర్వహించాలనే ఆలోచన కాంగ్రెస్కు లేదని , పార్టీ పరంగా ఎన్నికల ప్రక్రియను ఇంతవరకు ప్రారంభించనిచని విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులకే ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు



జరగవని వారి పార్టీ క్యాడర్ కు కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని,కోర్టులో కేసులు వేయించింది కాంగ్రెస్ పార్టీ ఫీజులు చెల్లించింది కాంగ్రెస్ నాయకులే నని ఆయన ఆరోపించారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు

మేకార్తి దినపత్రిక



కప్పాడ్ గ్రామంలో మల్ల రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన బొప్పనపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్సింలు(జేసిబి), సోదరడి కూతురి మొదటి పుట్టిన రోజు సందర్భంగా హాజరై చిన్నారి దీవించిన శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు , ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్,రాజ్ కుమార్,వీరన్న పటేల్,నర్సింలు, శశి వర్ధన్ రెడ్డి ,విజయ్ పటేల్,వినోద్,దత్త రెడ్డి , తీమోతి,ప్రభాకర్,నవాజ్ రెడ్డి,సయీద్ ,విష్ణు , రవి ,సత్తార్,సుకుమార్, డ్యానియాల్ తదితరులు

# తెలంగాణలో ఎన్సీపీ పార్టీ విస్తరణకు కీలక అడుగులు మద్దిశెట్టి బృందానికి ఘన అభినందన

మేకార్తి దినపత్రిక

1.ఎన్సిపి జాతీయ కార్యాలయాన్ని సందర్శించిన మద్దిశెట్టి బృందం

ఎన్సిపి పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం . అజిత్ దాదా పవార్ ఆహ్వానంపై, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్దిశెట్టి బృందం ముంబైలోని జాతీయ కార్యాలయాన్ని సందర్శించారు.

2.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పార్టీ విస్తరణపై దృష్టి

రెండు రాష్ట్రాలలో ఎన్సిపి పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లే విషయంలో మద్దిశెట్టి నాయకత్వం లోకల్ స్థాయిలో విశేష కృషి చేస్తూ పార్టీ పటిష్టత పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

3.పార్టీ అధిష్ఠానం నుండి ఘన సన్మానం

మద్దిశెట్టి సామేలు సేవలను గుర్తించిన అధిష్ఠానం, వారి కృషిని అభినందిస్తూ జాతీయ కార్యాలయంలో ప్రత్యేకంగా ఘనంగా సన్మానించింది.



4. జాతీయ కార్యాలయంలో ప్రత్యేక ఛాంబర్ ఏర్పాటు

ఎన్డీఏ కూటమిలో భాగంగా ఎన్సిపి పార్టీకి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా, మద్దిశెట్టి కి జాతీయ కార్యాలయంలో ప్రత్యేక ఛాంబర్ను ఏర్పాటు చేయడం జరిగింది.

5. స్థానిక సంస్థల ఎన్నికలకు శక్తివంచన లేకుండా సిద్ధం

రానున్న సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో ఎన్సిపి పార్టీ పోటీచేసే నియోజకవర్గాల ఎంపికపై మద్దిశెట్టి పర్యవేక్షణలో టీం పని చేస్తోంది. గ్రామ, మండల స్థాయిలో ప్రజా అవసరాలపై నివేదికలు తయారుచేసి, పార్టీ అభ్యర్థుల ఎంపికకు మార్గదర్శకంగా రూపొందించనున్నారు.

6. బి, ఫార్మ్ ఇచ్చే అధికారాన్ని మద్దిశెట్టి కి అందజేత

పోటీచేయదలచిన అభ్యర్థులకు పార్టీ తరఫున బి ఫార్మ్ ఇచ్చే అధికారం మద్దిశెట్టి కి అధిష్ఠానం నుండి అధికారికంగా ఇవ్వబడింది.

7. ఎలక్షన్ ఇన్చార్జిగా అధికారిక నియామకం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం మద్దిశెట్టి సామేలు ని అధికారికంగా ఎలక్షన్ ఇన్చార్జిగా నియమించారు.

8. ఎన్నికల ప్రచారానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు సహాయం

ప్రజల మధ్య పార్టీ మార్గదర్శనాలను చాటి చెప్పేందుకు, ఎన్సిపి అధిష్ఠానం నుండి రెండు రాష్ట్రాలకు 2 ఎంపీలు మరియు 2 ఎమ్మెల్యేలు ప్రచారానికి పంపబడతారని అజిత్ దాదా ప్రకటించారు.

9. అభినందనలు భద్రాద్రి కొత్తగూడెం నుంచి మద్దిశెట్టి టీం పాల్గొనడం

ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాసరావు గౌడ్, పుట్టబంతి హరిబాబు, సాయి మణికంఠ, పాండ్ల ప్రసాద్, ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మద్దిశెట్టి బృందం పాల్గొని, రాష్ట్ర స్థాయి ఎన్సిపి అభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యాన్ని చాటిచెప్పారు.

అరుణ్ దూబె పి ఆర్ ఓ, ఎన్ సీపీ పార్టీ కార్యాలయం ఎన్సీపీ ఎన్సీపీ పార్టీ ఎన్ డి ఏ కూటమి ముంబై, మహారాష్ట్ర.

1

# నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన ఎస్సై క్రాంతి పటేల్

మేకార్తి దినపత్రిక



ఈరోజు నుండి తెలంగాణ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల భాగంగా మొదటి విడత నామినేషన్ల పర్వం మొదలైంది నామినేషన్లలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అభ్యర్థులు రావాల్సిన మరియు పాటించవలసిన చర్యలకు అనుగుణంగా రహదారి పొడవున బోర్డర్స్ ఏర్పాటు చేయడం. అందులో భాగంగా ఈరోజు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం పరిసర ప్రాంతాలను ఎస్సై క్రాంతి పటేల్ పరిశీలించడం జరిగింది

# జిల్లా ప్రెస్ క్లబ్ ముఖ్య సమావేశం

**– జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో సమావేశం**

మేకార్తి దినపత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచడంలో పాత్రికేయులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఎలా ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయో సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలను నిబద్ధతతో వెలుగులోకి తేవాలని ఆయన అన్నారు..ఈ సమావేశంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గోపి, సతీష్, మనోజ్, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, రబ్బానీ, రిషి, పాల్గుణ, శ్రీమన్నారాయణ, వాసు, భూపేష్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# మాన్య శ్రీ కాన్షీరామ్ వర్ధంతి

మేకార్తి దినపత్రిక

బీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య శ్రీ కాన్షీరామ్ 19 వర్ధంతిని గురువారం జేత్వాన్ బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. 1984 ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ , గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రేలు అన్నారు. ఒక ఓటు–ఒక నోటు అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బుతోనే ప్రచారం చేశాడని , కులాన్ని నిర్మూలిద్దాం–బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టి రాజ్యాధికారం సాధించాడని నాయకులు పేర్కొన్నారు. నువ్వు 85 శాతం ఉండగా 15 శాతం మీద ఎందుకు ఆధారపడతావు? నడువు పార్లమెంటు, అసెంబ్లీకి నడువు. నీ





కాళ్లమీద నీవే నడువు అంటూ బహు జనులను చైతన్య పరిచినారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి. ప్రజల భూమి మీద ప్రజలకు హక్కులేదా? అనేవాడు. కులాన్ని కులం తోనే జయించాలని కులాన్ని రాజకీయ ఆయుధంగా వాడు కున్నాడని, యూపిలోని చమార్లనే పునాదిగా చేసుకొని పంజాబ్, హర్యానా, ఢిల్లీ, కాశ్మీర్, బీహార్, మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ లలో ఇతర కులాలను కలుపుకొని పార్టీని బలోపేతం చేశాడనీ వారు పేర్కొన్నారు .మాయావతిని ముఖ్యమంత్రిగా చేశారని ,1984లో ప్రారంభమైన బిఎస్పి 1996 నాటికి జాతీయ పార్టీగా ఎదిగిందనీ వారు తెలిపారు. వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి, కార్యదర్శి రోషన్ ఉప్రే , బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, కోశాధికారి నాగ సేన్ ఉప్రే, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, ప్రతాప్ రామ్ టెంకి,రాజేంద్ర ప్రసాద్, విఠల్,రమేష్ దుర్గం మనోజ్, నూతన్,దుర్గం స్వాగత్, తదితరులు పాల్గొన్నారు.

9

# బొలెరో వాహనాన్ని ఢీకొన్న డీసీఎం.. డ్రైవర్‌కు స్వల్ప గాయాలు

మేకార్తి దినపత్రిక



కంది ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా గురువారం తెల్లవారుజామున రెండు వాహనాలు ఢీకొన్నాయి. టమోటా లోడుతో వెళ్తున్న బొలెరో వాహనాన్ని వెనుక నుంచి వేగంగా వచ్చిన డీసీఎం వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో బీదర్‌కు చెందిన బొలెరో వాహన డ్రైవర్ మనోజ్ తలకు స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రమాదం జరిగిన కొద్ది సేపటికే చుట్టుపక్కల ఉన్న, అటుగా వెళ్తున్న కొందరు జనాలు రోడ్డుపై పడ్డ టమాటాలను అందిన కాడికి సంచుల్లో, డబ్బాల్లో తీసుకెళ్లారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

**– స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

మేకార్తి దినపత్రిక

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి దశలో జిల్లాలోని హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ పరిధిలో గల ఆరు మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. 6 జెడ్పిటిసి, 70 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించి రిటర్నింగ్ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకూ ఆస్కారం లేకుండా నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు ఈనెల 11వ తేదీ సాయంత్రం 5



గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 12న నామినేషన్లు పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. మొదటి విడత ఎన్నికలకు ఈ నెల 23న పోలింగ్, నవంబర్ 11న కౌంటింగ్ జరగనుంది.

# ఎమ్మెల్యే దొంతి ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు...

మేకార్తి దినపత్రిక



చెన్నారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దొంతి ని పరామర్శించారు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించగా మండల కాంగ్రెస్ నాయకులు కాంతమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ యువజన కాంగ్రెస్ నాయకులు తప్పేట అఖిల్ బండి దిలీప్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓ రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ప్రెస్ క్లబ్

- డిపిఓ ని సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్
- అక్రమ నిర్మాణాలపై డిపిఓ కు వినతి పత్రం అందజేసిన జిల్లా ప్రెస్ క్లబ్



మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయంలో నూతన జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా డిపిఓ రాంబాబును సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ మీడియా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తేవడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు లక్ష్మీదేవి పల్లి అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి తదితర మండలాల్లో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల ను నిలుపుదల చేయాలని గిరిజన చట్టాలను అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు అందజేశారు. సానుకూలంగా స్పందించిన డిపిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై తగు చర్యలు తీసుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్ భద్రాచలం ప్రభాకర్ కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత కి సన్మానం

మేకార్తి దినపత్రిక

సింగరేణి :కొత్తగూడెం ఏరియాలో గురువారం న కొత్తగూడెం ఏరియా ఫైనాన్స్



డిపార్ట్మెంట్ నందు ఎజిఎం గా విధులు నిర్వహిస్తూ 31 సెప్టెంబర్ న పదవీవిరమణ పొందిన కే. హన సుమలత కి కొత్తగూడెం ఏరియా జిఎం జిఎం ఎం.షాలెం రాజు పుష్పగుచ్ఛం, శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కే. హన సుమలత సింగరేణి ఫైనాన్స్ విభాగములో చేసిన సేవలను గుర్తుచేసుకొని వారు, వారి దగ్గరకు వచ్చిన ఫైల్ ను క్షుణ్ణంగా చదివి, పరిశీలించిన తరువాతే ప్రతి ఫైల్ క్లియర్ చేసే వారిని, వారి దగ్గర క్లియర్ అయిన ఫైల్ క్లియర్ కాకుండా మరలా తిరిగి వచ్చిన సందర్భాలు చాలా తక్కువ అని ఈ సందర్భంగా వారు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు తో పాటు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం(పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్.యోహన్, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం శ్రీ రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, ఇతర విభాగాధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ధార్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత.

రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానందా సరస్వతి స్వామి వారు..

మేకార్తి దినపత్రిక

పెద్ద శంకరం పేట మండల కేంద్రానికి సమీపం లో ఉన్న ప్రముఖ శైవ క్షేత్రం



కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి వారి ఆలయం లో సహజానంద సరస్వతి స్వామి వారి 15 వ వార్షిక ఆరాధన కార్యక్రమం లో ప్రత్యేక పూజ లో పాల్గొన్న రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానందా సరస్వతి స్వామి వారు భక్తులను ఉద్దేశించి ధార్మిక ప్రసంగం చేశారు. భక్తులు తరచూ ఆలయాలు సందర్శిస్తూ ధార్మిక చింతన కలిగి ఉండాలని సర్వ ప్రాణుల పట్ల ప్రేమాభిమానములు కలిగి ఉండాలని హితబోధ చేశారు. ఈ ప్రత్యేక పూజ లో నాచారం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామి వారితో బాటు ప్రముఖ వేద పండితులు గుడి. చంద్ర శేఖర్. నరహరి శర్మ, దిగంబర శర్మ, సోమశేఖర్ శర్మ, సాయి గురువు గారు . రాఘవేంద్ర చారి. గుడి. సంతోష్ కుమార్, చెదిరే. రమేష్ శర్మ, ఆంజనేయ శర్మ ఆలయ పూజారి సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వృత్తి విద్యా కోర్స్ లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

- జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్



మేకార్తి దినపత్రిక

సింగరేణి : కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో గురువారం నాడు బాబుక్యాంప్, ఎన్.కే.నగర్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణా తరగతులను కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ క్లాసులను జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఆ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ముఖ్య ఉద్దేశం ఉద్యోగ కుటుంబ మహిళలు ప్రాజెక్టు ప్రభావిత పరిసర ప్రాంత మహిళలు ఆర్థికముగా ఎదిగి ఉపాధి పొందాలని, కావున సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తున్నామని దీనిని సక్రమంగా ఉపయోగించుకొని, క్రమం తప్పకుండా హాజరై, కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని కోరారు. ఇందులో భాగంగా బాబుక్యాంప్, ఎన్.కే.నగర్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణా తరగతులను సింగరేణి స్కూల్ నందు కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు 6 నెలల పాటు నిర్వహించబోయే ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ క్లాసులను ప్రారంభించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ముఖ్యంగా ఈ యొక్క వృత్తి విద్యా కోర్సులు చాలా విలువైనవని శ్రద్ధగా నేర్చుకోవాలని కోరారు. ఈ వృత్తి శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ-హైదరాబాద్ వారిచే సర్టిఫికెట్లు కూడా అందచేయబడునని, ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణ ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని, అదే విధముగా తాము తయారు చేసిన వాటిని హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ నందు స్టాల్స్ ఏర్పాటుచేసుకొని విక్రయించేందుకు కూడా సింగరేణి సంస్థ సహాయం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) కేసా నారాయణరావు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కో ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవాసెక్రెటరీ మాధవీ స్వర్ణ లత, సేవా కో-ఆర్డినేటర్లు కే.సుజాత, పుష్ప, సంధ్య, పద్మావతి, శిక్షకులు ఇతర సేవా సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ కుఅడ్డుకట్ట వేసేది ఎవరు...?

- అక్రమ మైనింగ్ ను వలన రైతులకు తీవ్ర నష్టం
- అక్రమ మైనింగ్ అరికట్టాలని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లిన అమ్ముల నవీన్
- వచ్చారు పోయారు మైనింగ్ అధికారుల తీరు





మేకార్తి దినపత్రిక

పుల్కల్ మండలం లోని ముది మాణిక్యం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ మైనింగ్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అక్కడ ఉన్న కొందరు ప్రజాప్రతినిధులు కాంట్రాక్టులకు కొమ్ముకాస్తూ వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని సన్నకారు రైతుల భూములను గుళ్ళ చేస్తున్నారు. దీంతో రైతులు తమ విలువైన భూములను కాంట్రాక్టులకు ఇచ్చి తీవ్రంగా నష్టపోతున్నామని గ్రామ రైతులు కొందరు పుల్కల్ మండల భాజపా అధ్యక్షులు నవీన్ దగ్గరకు వచ్చి వారి ఆవేదనలను వెలిబుచ్చుకున్నారు. దీంతో నవీన్ స్పందించి రైతులకు న్యాయం జరిగే విధంగా అక్రమ మైనింగ్ వ్యాపారంపై జిల్లా సంబంధిత అధికారుల దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినప్పటికీ వారు స్పందించకపోవడంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముది మాణిక్యం ప్రజల బాగోగులు విన్నవించుకున్నారు. అప్పుడు ఆయన స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని నవీన్ కు చెప్పిన వెంటనే సంగారెడ్డి మైనింగ్ అధికారులకు ఆదేశించారు. దీనిని స్పందించిన మైనింగ్ అధికారులు గురువారం నాడు ముదిమాణిక్యం గ్రామానికి వచ్చిన జిల్లా అధికారి సైదులు రాయల్టీ ఇన్స్పెక్టర్ తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వెళ్లిపోయారు. ఏమైనా ఉంటే జిల్లా అధికారి ఏడి గారిని సంప్రదించి మాట్లాడాలి అని వారు కరాకండిగా చెప్పి విను తిరిగి వెళ్లిపోయారు. అనంతరం స్థానిక విలేకరులతో పుల్కల్ మండల బాజాప అధ్యక్షులు అమ్ముల నవీన్ మాట్లాడుతూ మైనింగ్ అధికారులు స్పందించి వచ్చినందుకు చాలా సంతోషం అయినా ఏదో తుతూ మంత్రంగా వచ్చి రైతు యొక్క చేనును కూడా చూడకుండా వెనుదిరిగి వెళ్లిపోవడంతో అధికారులు ఎందుకు వచ్చారు ఎందుకు వెళ్లిపోయారు అనేది ప్రశ్న అంతకంగా మిగిలిపోయింది అని వారు అన్నారు. ఇకముందు ఇట్టి విషయాన్ని రైతులను ఏకం చేసి మైనింగ్ జిల్లా కార్యాలయం ముందు కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు ఇప్పటికైనా మైనింగ్ జిల్లా అధికారులు స్పందించి క్రమ మైనింగ్ వ్యాపారాన్ని అడ్డుకట్ట వేసి రైతులకు తగిన న్యాయం చేకూర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో సమయపాలన కీలకం: చంద్రశేఖర్, అదనపు కలెక్టర్.

- ఎన్నికల కమిషన్ ఆదేశాలు విధిగా పాటించాలి.
- స్టేజి వన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల ప్రక్రియ పై శిక్షణ.



మేకార్తి దినపత్రిక

2 వ స్థానిక ఎన్నికలు 2025 - ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది సమయపాలన పాటించడం కీలకమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) చంద్రశేఖర్ అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల ప్రక్రియ పై మాస్టర్ ట్రైనర్ కృష్ణ ద్వారా కలెక్టరేట్ ఆడిటోరియం లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండు దశల్లో నిర్వహించబడనున్నాయి. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో సమయపాలన కీలకమైన అంశం అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించడం , ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు,పోలింగ్ కేంద్రాల లో ఓటింగ్ ప్రక్రియ కు తగిన ఏర్పాట్లు పరిశీలన,పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం, సర్పంచ్,వార్డు మెంబర్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ రోజున జరిగే కౌంటింగ్ ప్రక్రియకు సరైన ఏర్పాటు చేయడం తదితర ఏర్పాట్లను ఎన్నికల విధిగా పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది తమ విధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా నామినేషన్ల దాఖలు పరిశీలన ఉపసంహరణ బ్యాలెట్ పేపర్ తయారీ తదితర అంశాలతో రిటర్నింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, శిక్షణ నోడల్ అధికారి రామాచారి, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కొరపల్లి రాజేష్

మేకార్తి దినపత్రిక

కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్‌చార్జి కొరపల్లి రాజేష్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలంటే తమిళనాడు తరహాలో ఆర్టికల్ 31సి ప్రకారం చట్టం చేసి దాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలి అని తెలిపారు. అలా చేస్తే రాజ్యాంగంలోని 31బి ప్రకారం రాజ్యాంగ రక్షణ లభిస్తుందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వానికి బీసీలకు నిజాయితీగా రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశం ఉంటే ఈ విధానం తప్ప మరో మార్గం లేదని రాజేష్ స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ప్రజల పట్ల ప్రేమ ఉన్నట్టు నటించడం తప్ప అసలు చర్యలు ఏవీ తీసుకోవడం లేదని విమర్శించారు. రాజేష్ మాట్లాడుతూ, "జీఓలతో రాజ్యాంగాన్ని మార్చే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు. బీసీలను మోసం చేస్తూ రాజకీయ లాభం కోసం సానుకూల వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతోంది" అని అన్నారు. అంతేకాక, ఈ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వాయిదా పడే అవకాశం ఉంది అని ఆయన తెలిపారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com